# సెషన్ - 4

# పరీక్షల సంస్కరణలు, నిర్మాణాత్మక మూల్యాంకనం వివరాలు

# 10వ తరగతి పరీక్షల సంస్కరణలు – ఆవశ్యకత

- 8వ తరగతి వరకు సి.సి.ఇ. అమలు జరుగుతున్నందున 9, 10వ తరగతులకు పొడిగించాల్సి రావడం.
- పరీక్షలు బట్టీ విధానాల్లో ఉండడం వల్ల విద్యార్థుల వాస్తవ సామర్థ్యాలు బహిర్గత కాకపోవడం.
- నూతన పాఠ్యపుస్తకాలు జ్ఞాన నిర్మాణం పెంపొందించేలా రూపొందించబడడం మొ॥వి.

# 10వ తరగతి పరీక్షల సంస్కరణలు

- విద్యార్థుల ప్రతిభను కేవలం పరీక్షల ద్వారానే అంచనా వేయడానికి బదులు నిర్మాణాత్మక మూల్యాంకనానికి ప్రాధాన్యతనిచ్చి భారత్వాన్ని కేటాయించడం.
- దీని వల్ల నిర్మాణాత్మక మూల్యాంకనానికి 20%, సంగ్రహణాత్మక మూల్యాంకనానికి 80% భారత్వాల కేటాయింపు.

Contd..

## మార్కులు:

- సాంఘిక శాస్త్రం సబ్జక్టుకు గతంలో మాదిరిగానే రెండేసి పేపర్ల చొప్పున పరీక్షలు నిర్వహించడం.
- సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని ఒక్కొక్క పేపర్‌ను 40 మార్కుల చొప్పున రెండు పేపర్లుగా నిర్వహించడం.

Contd..

- **పాస్ మార్కులు:** 40 మార్కులకు నిర్వహించే పబ్లిక్ పరీక్షలో ఉత్తీర్ణులు కావడానికి ప్రతి పేపర్‌లో కనీసం 14 మార్కులు రావాలి. అట్లే, 10 మార్కుల నిర్మాణాత్మక మూల్యాంకనంలో కూడా కనీసం 4 మార్కులు రావాలి.
- ప్రతి పేపర్‌లో 50 మార్కులకుగాను 18 మార్కులు వస్తేనే ఉత్తీర్ణులైనట్లుగా భావిస్తారు.
- ఇలా రెండు పేపర్లలో ఉత్తీర్ణులైనప్పుడే మాత్రమే సబ్జక్టులో ఉత్తీర్ణుడుగా గుర్తిస్తారు.

**Contd..**

- **సమయం:** సాంఘికశాస్త్రసబ్జక్టుకు ప్రతి పేపర్‌కు 2.30 గంటల చొప్పున సంగ్రహణాత్మక పరీక్ష నిర్వహించడం. దీనికి అదనంగా 15 ని॥ల సమయాన్ని ప్రశ్నాపత్రాన్ని చదవడానికి ఇవ్వడం.
- **జవాబు పత్రాలు:** పరీక్షలో జవాబులు రాయడానికి అవసరమైన స్థలాన్ని దృష్టిలో పెట్టుకొని సింగిల్ బుక్‌లెట్‌ను ఇవ్వడం. అనగా అదనపు జవాబుపత్రాలు రాయడానికి ఇవ్వరు.

**Contd..**

# ➢ గ్రేడింగ్ విధానం:

| గ్రేడు | భాషా విషయాలలో మార్కులు (100) | భాషేతర విషయాలలో మార్కులు (50) | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|---|
| A1 | 91 నుండి 100 | 46 నుండి 50 మార్కులు | 10 |
| A2 | 81 నుండి 90 మార్కులు | 41 - 45 మార్కులు | 9 |
| B1 | 71 నుండి 80 మార్కులు | 36 - 40 మార్కులు | 8 |
| B2 | 61 నుండి 70 మార్కులు | 31 - 35 మార్కులు | 7 |
| C1 | 51 నుండి 60 మార్కులు | 26 - 30 మార్కులు | 6 |
| C2 | 41 నుండి 50 మార్కులు | 21 - 25 మార్కులు | 5 |
| D1 | 35 నుండి 40 మార్కులు | 18 - 20 మార్కులు | 4 |
| D2 | 0 నుండి 34 | 0 - 17 మార్కులు | 3 |

# నిర్మాణాత్మక మూల్యాంకనం వివరాలు

- సాంఘికశాస్త్రంలో నిర్మాణాత్మక మూల్యాంకనానికి 20 మార్కులు ఉంటాయి. ఇందుకోసం నాలుగు అంశాలను నిర్వహిస్తారు. ఒక్కొక్కదానికి 5 మార్కుల చొప్పున కేటాయిస్తారు.
- వీటిని జులై, ఆగస్టు, నవంబర్, ఫిబ్రవరి మాసాల్లో నిర్వహిస్తారు. అనగా, ఆయా మాసాల్లో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది.

| క్ర.సం | అంశం/ సాధనాలు | మార్కులు |
|---|---|---|
| 1 | ఇచ్చిన అంశాన్ని చదివి, వ్యాఖ్యానించడం, సమకాలీన / సామాజిక అంశాలపై ప్రతిస్పందించడం | 5 |
| 2 | విద్యార్థుల రాత అంశాలు | 5 |
| 3 | ప్రాజెక్టు పని | 5 |
| 4 | లఘుపరీక్ష (స్లిప్ టెస్ట్) | 5 |
| | మొత్తం | 20 |

# నిర్మాణాత్మక మూల్యాంకనం - వివరాల సమర్పణ

- నిర్మాణాత్మక మూల్యాంకనంలోని నాలుగు అంశాలకు 5 మార్కుల చొప్పున ఉంటాయి. కాబట్టి, మొత్తం 20 మార్కుల వివరాలను జనవరి/ ఫిబ్రవరి మాసంలో ఆన్‌లైన్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరీక్షల అధికారికి సమర్పించాల్సి ఉంటుంది.

Contd..

- ఇందుకోసం నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనంలో వచ్చిన మార్కుల సగటును లెక్కించి సమర్పించాలి.
- ఒక్కొక్క అంశానికి 5 మార్కుల చొప్పునే ఉన్నా కూడా లఘు పరీక్షను 20 మార్కులకు, మిగతా వాటిని 10 మార్కులకు నిర్వహించి 5కు లెక్కించి నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

Contd..

- మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనానికి ముందు రెండు ఫార్మేటివ్‌ల వివరాలను నమోదు చేసుకొని ఉంటారు. కాబట్టి FA1 మార్కులను 10 మార్కులకు లెక్కించి పేపర్-1కి, FA2 మార్కులను 10 మార్కులకు లెక్కించి పేపర్-2కి కలపాలి.

**Contd..**

- అట్లే 2వ సమ్మేటివ్‌కు మూడు ఫార్మేటివ్‌లు నమోదు జరిగి ఉంటాయి. కావున FA1, FA3ల సరాసరిని 10 మార్కులకు లెక్కించి పేపర్–1కి, FA2 ను 10 మార్కులకు లెక్కించి పేపర్–2కి కలపాలి.
- 3వ సమ్మేటివ్ నందు FA1, FA3ల సరాసరిని 10 మార్కులకు లెక్కించి పేపర్–1కి; FA2, FA4 ల సరాసరిని 10 మార్కులకు లెక్కించి పేపర్–2కి కలపాలి.